




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
19-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 221

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

## బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం

## దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం



- చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి.

7లో

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

## కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్

## ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు..

7లో

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

## బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి

- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఏ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు

## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

సమాధానం చెప్పుకోలేని స్థితిలో విపక్షాలు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



2లో



## రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

నటుడి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం

మండిపడ్డ జనసేన నేత నాగబాబు

2లో

# మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు

అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్



**చెన్నై, ప్రభాత సూర్య :** మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు.

# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్



2లో

- ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది
- మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం
- నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన
- ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం

**నిడదవోలు, ప్రభాత సూర్య :** మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో



# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన

జగిత్యాల,ఏప్రిల్18(ఆర్ఎన్ఎ): బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్'



## పునర్వికకు పునర్జన్మ

సూరేళ్ల జీవించు చిట్టితల్లీ

ఖరీదైన ఇంజక్షన్‌కు లోకేశ్ సాయం

2లో

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత

నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు

ఏప్రిల్‌లో మరింత పెరిగే అవకాశం

# భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.



7లో

# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎప్రిల్ తెలంగాణలో ఎండలు తారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమంటున్నాడు. వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. శనివారం కుమురంభీం జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రోజు రోజుకూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఉదయం నుంచే



ఎండ తీవ్రత విపీతరంగా ఉంటోంది. ఉక్కపోత వాతావరణం పెరిగి రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. మార్చి చివరి నుంచి సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఎండలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. ప్రస్తుతం సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా ఎల్ నినో ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు 0.5 నుంచి 1 డిగ్రీ పెరగడంతో ఎల్ నినో ప్రభావం ఏర్పడి, దక్షిణ భారతదేశంపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. వేసవి కాలం మరింత తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ముఖ్యంగా మే, జూన్ నెలల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే సూచనలు ఉన్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి

ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** నియోజకవర్గాల పునర్విభన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. 50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷యోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్‌లో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకొని విపక్షాలు తప్పు చేశాయన్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌ను కూడా అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని మోదీని జాదుగర్ అంటూ అవమానించారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

# పునర్వికకు పునర్జన్మ

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి, ప్రభాత సూర్య :** అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు మేర సమకూర్చగా.. చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ . మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు. ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా.. ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో వైద్యులు శనివారం పునర్వికకు ఇంజెక్షన్ చేశారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమకు అండగా నిలిచి, తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో పునర్వికను బతికించాలని డొనేషన్స్ పేరుతో మహా యజ్ఞమే జరిగింది. ఎట్టకేలకు ప్రభుత్వం సైతం దిగి వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చిన డోనేషన్‌తో పాటు ప్రభుత్వం సహాయం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు వచ్చారు. ఇంజక్షన్ అమెరికా నుంచి హైదరాబాద్ తెప్పించడానికి సాయం చేశారు. రూ. 16 కోట్లలో రూ. 10 కోట్ల విరాళాలు సేకరించగా.. మిగిలిన రూ.6 కోట్లు సమీకరించారు. పుర్విక భవిష్యత్తుకు సైతం హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె పునర్వికశ్రీ 2025 మే 12న జన్మించింది. పునర్విక ఆరు నెలలైన తన శరీరాన్ని కదిలించలేక పోయింది. దీంతో కంగారు పడిన పేరెంట్స్ సమీప కర్నూలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఆ డాక్టర్ల సిఫార్స్ మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు.. చిన్నారిని పరిస్థితి, రిపోర్ట్స్‌ను పూర్తిగా పరిశీలించిన వైద్యులు అరుదైన సమస్యను గుర్తించారు. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని స్పష్టం చేశారు. అది వెన్నెముకలోని నరాల కణాలను దెబ్బతీసే ఒక జన్యుపరమైన వ్యాధి. ఇది కండరాల బలహీనత, క్షీణతకు దారితీస్తుంది. ఈ వ్యాధి వల్ల నడక, శ్వాస, మింగడం, కదలికలు కష్టమవుతాయి. ఇది తరచుగా పిల్లలలో కనిపిస్తుంది. దీనికి న్యూసిన్సెన్, జో÷-జలెన్స్మా, రిస్డిఎ÷-లామ్ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే.. ఒక్క ఇంజెక్షన్ విలువ రూ. 16 కోట్లు ఉంటుంది. ఆ ఇంజెక్షన్ ద్వారా పునర్విక బతుకుతుందట. ఇక ఆ పాప బతకాలంటే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అవసరమని ఓ ఇన్స్టాగ్రామ్ కంటెంట్ క్రియేటర్ గతంలో ఓ వీడియో రిలీజ్ చేశాడు. దీంతో తెలుగు యువత ఒక్కసారిగా ముందుకు వచ్చింది. ప్రభుత్వం సైతం స్పందించడంతో పునర్విక ప్రాణం నిలబడింది.

# రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

**అమరావతి, ప్రభాత సూర్య :** ఇటీవల కేరళ సాహిత్యోత్సవంలో ప్రకాశ్ రాజ్ రామాయణం గురించి చేసిన వ్యాఖ్యలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. రాముడు ఉత్తరాది కూలీ అని, దక్షిణాదికి వలస వచ్చాడని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో ఆయనపై రామభక్తులు కేసులు వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి సైతం ప్రకాశ్ రాజ్‌పై పరువునష్టం దావా వేసి, లీగల్ నోటీసులు పంపారు. ఆయన సహ నటీనటులు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. మరికొందరైతే ప్రకాశ్‌రాజ్ నటిస్తున్న సినిమాలను బాయ్‌కాట్ చేయాలని పిలుపు నిస్తున్నారు. ప్రకాశ్ రాజ్‌ను సినిమాల నుండి తొలగించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, జనసేన శాసనమండలి సభ్యులు నాగబాబు సైతం ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. 'శ్రీరాముడు కేవలం హిందువుల దేవుడు మాత్రమే కాదు. ఆయన ధర్మానికి ప్రతీక. ఆయనను అవమానించడం లేదా తగ్గించాలని చూడటం ధైర్యం కాదు... అహంకారం! మానసిక అంధత్వం వల్ల జరిగే పొరపాటు అది' అని అన్నారు.రాముడిని ఎగతాళి చేసేవారు తమని తాము నష్టపర్చుకుంటున్నారని, అజేయమైన ధర్మాన్ని కాపాడే శక్తులు నిరంతరం పని చేస్తుంటాయని నాగబాబు అభిప్రాయ పడ్డారు. చరిత్రలో న్యాయానికి వ్యతిరేకంగా నిలిచినవారు పతనమయ్యారని, అదే విధంగా రాముడిపై విషం చిమ్మే వారి భవిషత్తు కూడా అదే అవుతుందని నాగబాబు అన్నారు. 'రాముడి పేరే ఓ కవచమని, ఆయన కథ ఖడ్గమని, ఆయన ఉనికి నాగరికతకు అచంచలమైన కోట' అని నాగబాబు ఆ పోస్ట్‌లో పేర్కొంటూ, ఇన్ డైరెక్ట్‌గా ప్రకాశ్ రాజుకు స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి నాగబాబు మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు. 'ప్రకాశ్ రాజ్‌గారూ మీరు... నాస్తికుడినని చెప్పారు.

# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్


(మొదటి పేజీ తరువాయి)

ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, క ందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని ఆన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాల మర్రిగూడ నందు ప్రారంభమైన

# ‘జన గణన 2027’ శిక్షణ తరగతులు






**మర్రిగూడ ఏప్రిల్ 18 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలంలో 2027 భారత జన గణన ప్రక్రియలో భాగంగా మండల స్థాయి ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) నందు శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రిగూడ ఎమ్మార్వో లిజక్కర్తీ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) లిలిమునెయ్యాలి, మండల విద్యాశాఖాధికారి (వీజూ) శారదా హాజరయ్యారు.

**శిక్షణ ముఖ్యాంశాలు:**
ఈ సందర్భంగా మండల తాసిల్దార్ ,మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జన గణన కీలక పాత్ర పోషిస్తుందని, ఎన్యూమరేటర్లు ఎంతో నిబద్ధతతో, కచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు.

**శిక్షకులు:** మాస్టర్ ఫీల్డ్ ట్రైనర్లు (వీఖీం) లిరజనీకాంత్‌లి శంకరయ్య పాల్గొని, గణన సమయంలో పాటించాల్సిన నిబంధనలు, మొబైల్ యాప్ వినియోగం మరియు సమాచార సేకరణలో మెళకువలపై సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఎస్.జి.టి (SGT)లు మరియు స్కూల్ అసిస్టెంట్లు ఈ శిక్షణలో పాల్గొని, తమకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గణన ప్రక్రియను తప్పులు లేకుండా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీడీఓ మునెయ్య పేర్కొన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వివరాలు సేకరించే విధానంపై మాస్టర్ ట్రైనర్లు ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.

## ఘనంగా పటాంచెరు శాంతి నగర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వార్షికోత్సవం నిర్వహణ



**పటాన్చెరు, ఏప్రిల్ 18,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గంలోని శాంతి నగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు వైభవంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భక్తి భావంతో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, శాంతి నగర్ పరిసర ప్రాంతం భక్తి కాంతులతో కళకళలాడింది. స్వామివారి ఆశీస్సులు తీసుకుని ప్రజల సుఖశాంతులు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. స్థానిక ప్రజలు, యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అద్భుతమైన ఏర్పాట్లు చేసి సేవలు అందించారు. ఈ వార్షికోత్సవం ప్రాంతీయ ఐక్యతను, భక్తి భావాన్ని మరింత బలోపేతం చేస్తూ ఘన విజయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పటాంచెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివానంద్, ఉపాధ్యక్షుడు మాదాసు రాజశేఖర్, జాలగరి దేవకుమార్, ఆదిత్య రెడ్డి, గోపాల్ యాదవ్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్ ని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్

### అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ

**పటాన్చెరు, ఏప్రిల్ 18,ప్రభాత సూర్య :** తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## మాతృశ్రీనగర్‌లో 19న హిందూ సమ్మేళనం....

### ప్రముఖుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు...

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : ‘మనమంతా హిందువులం, అదే మన అనుబంధం’ అనే నినాదంతో ఈ రోజు ఆదివారం సాయంత్రం 5:30 నుంచి 8:30 గంటల వరకు మాతృశ్రీనగర్ కమ్యూనిటీ హాల్ మైదానంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం జరగనుంది. హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే సంకల్పంతో మాతృశ్రీనగర్ హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదేహా ఫౌండేషన్ స్థాపకురాలు శిల్పా దీది, విశిష్ట అతిథిగా హిందూ జనశక్తి నుంచి లలిత్ కుమార్ హాజరుకానున్నారు. ప్రముఖుల ప్రసంగాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నారు. కార్యక్రమానంతరం ప్రసాదం స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. ‘గడప లోపలే కులం, గడప దాటితే హిందువులం, మనమంతా బంధువులం’ అనే సందేశంతో అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## పటాన్‌చెరు పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయ 18వ వార్షికోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు





**పటాన్చెరు, ఏప్రిల్ 18,ప్రభాత సూర్య :** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్‌లో గల అయ్యప్పస్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఎం. డి. ఆర్. ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాద్రి పృథ్వీరాజ్ ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ, గూడెం మధు, సంజీవ్ రెడ్డి, నర్రా భిక్షపతి, ధనరాజ్ గౌడ్, గుండమొల్ల రాజు, చందు, శంకర్, అంజి, నగేష్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మరియు ఎం. పి. ఆర్. యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మాధాపూర్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం...




### డ్రైవర్లకు సూచనలు...

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లోని బుట్ట కన్వెన్షన్ సెంటర్ లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరికేపూడి గాంధీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీసీపీలు రిథిరాజ్, రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ హనుమంతరావు, ఏసీపీలు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ కుమార్, ఎస్‌హెచ్‌ఓలు శ్రీధర్, సురేష్, పవన్, ప్రదీప్ తదితరులు, మాధాపూర్ డివిజన్‌కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 600 మంది బస్సు మరియు ఆటో డ్రైవర్లు హాజరై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, అధిక వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించడంతో పాటు పాఠశాల బస్సుల భద్రతపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు. “జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే -- ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్” భాగంగా జరిమానాలు విధించకుండా కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకురావాలని అధికారులు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటించి “అరైవ్ అలైవ్” లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.




## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా రెడ్డి



**ప్రభాత సూర్య //కాటంగూర్ (ఏప్రిల్ 18):** నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ ప్రభుత్వ గిరిజన ఆశ్రమపాఠశాల నందు నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావే శం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు రాజా రెడ్డి మాట్లాతు వేసవి సెలవు లో పిల్లలపై తలిదండ్రులు తీసువలసిన తగు జాగ్రత్తల గురించి వివరించారు పిల్లలు ఎండలో బయట తిరగరాదని బావులలో కొలనులలో ఒంటరిగా ఈతకు వెళ్లరాదని రాబోవు రోజుల్లో ఎండ తీవ్రత 43,44 డిగ్రీలు పెరుగుతున్నందువల్ల ఎండలో తిరగరాదని తెలిపారు హాస్టల్లో విద్యార్థినులకు తీరని సమస్యలు కొన్ని ఉన్నాయని ముఖ్యంగా కోతుల బెడద విపరీతంగా ఉంది కోతులను తరిమి కొట్టడానికి శాయశక్తుల పనిచేస్తున్నామని ఐనా కోతులు విపరీతంగా పెరిగిపోతున్నాయని వివరించారు పాఠశాలలో బాతురూమ్ డోర్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలప్రహరీ చుట్టుతా సోలార్ కంచ వేయాలని కోరరు ప్రభుత్వం చొరవ తీసుకొని మా పాఠశాల సమస్యలను తీర్చాలని స్థానిక నకిరేకల్ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రిన్సిపల్ గా బాధ్యత తీసుకొన కొంత కాలంలోనే నేను నా సొంత డబ్బులతో పాఠశాలలో 20,000?రు( సీ సీ కృమరాలు ) మరో 70,000లతో ఆఫీస్ రూమ్ మరమ్మతులు చేయించమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు కృష్ణమాచారి భానుప్రియ మాధవి , విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు .

## ‘హిందూ సమ్మేళనం’ ద్వారా ధర్మ వైశిష్ట్యాన్ని చాటుదాం

### నేడు ప్రగతినగర్ ఆధ్యాత్మికమయం




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (ప్రభాత సూర్య):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ సర్కిల్ ప్రగతినగర్ నేడు ఆధ్యాత్మిక వేదికగా మారనుంది. వాసవి లేఅవుట్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నేడు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు భారీ ‘హిందూ సమ్మేళనం’ నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, సామాజిక ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి నియోజకవర్గంలోని ప్రజలు, భక్తులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల వైశిష్ట్యాన్ని చాటిచెప్పాలని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు.

## జనన గణన ను పారదర్శకంగా నిర్వహించాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతసూర్య :** జనన గణన ను పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జననగణన కు సంబంధించి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంజూష రాణి, ట్రైనర్స్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ప్రజల నిర్ణయమే ఫైనల్..





**అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు..**

**అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము**

**ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే జిఎంఆర్..**

**పటాన్చెరు, ఏప్రిల్ 18,ప్రభాత సూర్య :** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి ) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని.. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 180 వారం అన్నదానం కార్యక్రమం....

చందా నగర్ ప్రభాత సూర్య : హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్బంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 180వ వారం అన్న ప్రసాదం హోప్ ఫౌండేషన్ అన్నె అపర్ణ వడ్డించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ కొండ విజయ్ కుమార్ కు అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అక్రమ దత్తత, ఫోక్సో చట్టాల గోడ పత్రికను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత



**మిర్యాలగూడ, ఏప్రిల్ 18:-( ప్రభాత సూర్య):** బాల్యవివాహాలు అరికట్టాలని, బాలికలపై వేధింపులు జరగకుండా ప్రజలను చైతన్య పర్చాల్సిన అవసరముందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్, జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశాల మేరకు స్థానిక సబ్ కలెక్టరేట్ లో సబ్ కలెక్టర్ అమిత్, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, దామరాచర్ల ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ బాల్య వివాహాలు అక్రమ దత్తత, ఫోక్సో చట్టాల పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. 18 ఏళ్ల లోపు చేస్తే చట్ట రీత్యా నేరమవుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ దామరచర్ల పీఓ ఎన్.చంద్రకళ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అధికారులు వెంకన్న, రమణి మహేష్, సూపర్వైజర్స్ హేమాదేవి, నాగమణి, వాణి పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్: టీ.కవిత పాల్గొన్నారు.

## ఆలగడపలో పోషణ పక్వాడా

**మిర్యాలగూడ ఏప్రిల్ 18:-( ప్రభాత సూర్య):** పోషణ పక్వాడ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని ఆలగడప సెక్టార్ లోని ఆలగడప అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ రేఖల మమత ఆదేశానుసారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.రాధిక మాట్లాడుతూ 0--6 సంవత్సరాల పిల్లల పోషణ, ఆరోగ్యం, మెదడు అభివృద్ధి మెరుగుపరచడంలో తల్లిదండ్రులు ముఖ్యంగా తండ్రులు, సంరక్షకులు పిల్లల ఎదుగుదలలో చురుకుగా పాల్గొనాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను క్రీడల ఆధారిత బోధన కేంద్రాలుగా బలోపేతం చేస్తున్నామన్నారు. స్థానిక వస్తువులతో బొమ్మలు తయారు చేసి ఆటల ద్వారా విద్య అందిస్తున్నామన్నారు. 0--6 సంవత్సరాలు కీలకమని పెద్దలు పిల్లలతో కలిసి మాట్లాడటం, పాటలు పాడటం, కథలు చెప్పడం ప్రేమతో స్పందించడం ఇలా చేస్తేమెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మణెమ్మ సైదాబీ, అరుణ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, సంరక్షకులు పాల్గొన్నారు



## హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మే నెల 2వ తేదీన జరగబోయే హిందూ సమ్మేళనం కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ను శనివారం హఫీజ్ పేట లో జరిగిన హిందూ ధర్మ సమ్మేళనం సభ్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట హిందూ సమ్మేళనం ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు అలాగే హిందూ సభకు సంబంధించిన మొదటి చందా రూ .25,000/- బి ఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ హిందూ సమ్మేళనం సభ్యులకు ఇచ్చి మొదటి రశీదు పొందడం జరిగింది..వచ్చే మే 2తేదీన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందువులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ డాక్టర్ భూషణ్ జి, కమిటీ అధ్యక్షులు ఆచారి , అధ్యక్షులు నరహరి పటేల్ , ముఖ్య సలహాదారులు బాలింగ్ యాదగిరి గౌడ్ , కృష్ణ యాదవ్ , వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, కుమ్మరి శ్రీశైలం, విక్రాంత్ రెడ్డి, సంజీవరెడ్డి, సుధాకర్, సంజు, సురేష్, సంతోష్ గౌడ్, సాయి, మన్నె వెంకటేష్, వాసు, మనోజ్ యాదవ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా వ్యతిరేక కాంగ్రెస్, దాని తోక పార్టీలను దేశం నుండి తరిమికొట్టాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి**

**బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం**



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 18(ప్రభాత సూర్య):** పార్లమెంటులో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని బిల్లును కేంద్ర ప్రవేశపెడితే ఆ మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ, దాని తోక పార్టీలు వ్యతిరేకించినందుకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత దిశగా ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు వేస్తుంటే మహిళా వ్యతిరేక శక్తులు మహిళలను కేవలం వంటింటి కుందేలుగా చూస్తూ వారి ఓట్లతోటి గద్దెనెక్కి వారిని ఉచిత బస్సులకు పరిమితం చేయాలని కుయుక్తులతో కాంగ్రెస్ పార్టీ ఇవాళ పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకం చేయడం అనేది మహిళలను తీవ్రంగా అవమానించినట్టుగా భారతీయ జనతా పార్టీ పర్యనిస్తుంది . అనంతరం బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు వచ్చినా మహిళా మణులందరూ కాంగ్రెస్కు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహిళా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని బొంద



పెట్టాలని పిలుపునిచ్చారు . మహిళా సాధికారత అనేది కేవలం బిజెపి పార్టీ తో మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,మండల ప్రధాన కార్యదర్శి చిలివేరు వెంకటేష్,సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్,మండల నాయకులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, భూసా శీను,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉప్మాగుల గిరిబాబు గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గొల్లూరి యాదగిరి సాగర్, నెల్లికంటి శ్రీశైలం యాదవ్,సూరపల్లి జవహర్, మూడవ వార్డు సభ్యులు సింగం బిక్షపతి,అచ్చిని రవి,అచ్చిని ప్రవీణ్, శిఖలంమెట్ల వెంకటేష్ మరియు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక జిల్లా కమిటీ లో నియామకాలు

**జిల్లా కోశాధికారిగా బీరెల్లి వాసు నియామకం**





**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఖమ్మం జిల్లా కమిటీలను పూర్తి చేస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ భట్టు రాజేందర్ తెలిపారు. ఖమ్మం జిల్లా కోశాధికారిగా బీరెల్లి వాసును నియమించినట్లు ఖమ్మం జిల్లా యూత్ కన్వీనర్ గా సెల్వం జ్ఞానేశ్వర్ ను నియమించినట్లు భట్టు రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 250 గజాల ఇంటి స్థలం 25 వేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎండల అధికంగా ఉన్నందున కూలీలు త్వరగా పనిచేసుకొని వెళ్ళాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతసూర్య :** ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు త్వరగా పనికి వచ్చేలా చూసుకోవాలని డి ఆర్ డి ఓ నాగిరెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారా అని లేదా కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకే పనులను పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లాలని అన్నారు. కూలీలు ప్రతిరోజు తమ వెంట రెండు లీటర్ల త్రాగునీరును తెచ్చుకోవాలని అన్నారు. ఎండల దృశ్య ప్రాణాలను కాపాడుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ చాంద్ పాషా, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు



# ప్రధానమంత్రి ఉద్యమ్ యోజన పథకంలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుని చిన్న వ్యాపారస్తులు లబ్ధి పొందాలి






**మిర్యాలగూడ, ఏప్రిల్ 18:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ కోరారు. శనివారం మునిసిపల్ మీటింగ్ హాలులో ఉద్యంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా చిన్న వ్యాపారులు పొందగల ప్రయోజనాల గురించి వివరించారు. టీఎంసీ మెప్మా పి.బక్కయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల పాత్రను వివరించారు. స్థానిక వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈడీసీ మేనేజర్ జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ విధానం, అవసర పత్రాలు, దాని ప్రయోజనాలను తెలిపారు. ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ పి. హార్షవర్ధన్ కార్యక్రమాన్ని సమన్వయం చేసి వారికి మార్గదర్శకత్వం చేశారు. కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎం.శ్రీనివాస్, డిఇఓ సతీష్, టీఎల్ఎఫ్ అధ్యక్షులు అరుణ, అనిత, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు, సోమీదేవి, పాశం పద్మ, మెప్మా ఆర్పిలు చంద్రకళ, అనిత, ఝాన్సీ, లక్ష్మి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజానీకానికి తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి

## తెలంగాణ ఉద్యమకారులు కట్టెల లింగస్వామి




**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 18(ప్రభాత సూర్య):** తెలంగాణ ఉద్యమాన్ని అవహేళన చేస్తూ, తెలంగాణ ఏర్పాటును కించపరుస్తూ నిండు పార్లమెంటు సాక్షిగా మొన్న బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ ఏర్పాటుతో పోల్చడాన్ని తెలంగాణ ఉద్యమకారులం ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారులు కట్టెల లింగస్వామి, ఎస్ కే మున్నా, గుండెల లింగస్వామి గరిశే మహేష్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ చరిత్ర మహోన్నత చరిత్ర అని 1969 నుండి 2014 వరకు అనేకమంది త్యాగాలతో ఏర్పాటైన ఉద్యమం అని వారన్నారు. ప్రపంచవ్యాప్త ప్రజా ఉద్యమాల్లో తెలంగాణ ఉద్యమ చరిత్ర కూడా నిలుస్తుందని వారన్నారు. మహత్తర సకలజనుల సమ్మె పోరాటం, మిలియన్ మార్చ్, సాగరహారం మొదలైన ఉద్యమ పోరాట రూపాలు అవి దేశాన్ని, దేశ ప్రజానీకాన్ని ఆలోచింపజేసిన ఉద్యమాలని వారన్నారు. అట్లాంటి త్యాగాలతో కూడిన మహత్తర తెలంగాణ ఉద్యమాన్ని కించపరుస్తూ పాకిస్తాన్ ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ ఏర్పడుతూ పోల్చడాన్ని దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యవాదులు అన్ని పార్టీల నాయకులు ఖండించాలని వారన్నారు. ఆనాడు ఒకటి రెండు ప్రాంతీయ పార్టీలు తప్ప జాతీయ పార్టీలన్నీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మద్దతు ఇచ్చాయని అందులో జాతీయ పార్టీ అయిన బిజెపి కూడా మద్దతిచ్చి పోరాటాలు నిర్వహించిందని ఆ విషయం బిజెపి ఎంపీగా ఉన్న తేజస్వి తెలుసుకోవాలని వారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అది ముమ్మాటికి ప్రజా ఉద్యమం ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఏర్పాటైనదని అట్లాంటి మహత్తర తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ ఏర్పాటుతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. తెలంగాణ ప్రజానీకానికి బీజేపీ ఎంపీ తేజస్వి కుమార్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

## సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం డిమాండ్



**భువనగిరి, ఏప్రిల్ 18(ప్రభాత సూర్య):** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్నది వ్యవసాయం కానీ, వ్యవసాయం చేస్తున్న రైతులో మెజారిటీ "కౌలు రైతులు" మాత్రం నేటికీ అక్షరాలా "అదృశ్య సాగుదారులు"గానే మిగిలిపోయారు. కౌలు రైతులు నేలతల్లిని నమ్ముకుని చెమటోడుస్తున్నా, ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం వారి ఉనికి శూన్యం. 28 నెలల కిందట అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తన 'ఆరు గ్యారంటీలలో' కౌలు రైతులకు భరోసా ఇస్తామని వాగ్దానం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారకపోవడం విచారకరం. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించింది. ఇది లక్షలాది మంది సాగుదారులలో ఆశలు చిగురింపజేసింది. అయితే, అధికారంలోకి వొచ్చి రెండేళ్లు దాటినా, ఈ పథకం అమలుకు నోచుకోలేదు "కౌలు రైతుల గుర్తింపు" ప్రక్రియ ప్రారంభం కాలేదు.ఒక కౌలు రైతు సాగు చేసే క్రమంలో మూడు ప్రధాన అడ్డంకులను ఎదుర్కొంటున్నాడు..మొదటిది పెట్టుబడి కష్టం:. కౌలు చేసే రైతులు నిరుపేదలే కాబట్టి వాళ్ళకి పెట్టుబడి చాల భారంగా మారుతుంది.రెండవది "ప్రకృతి వైపరీత్యాలు.. అకాల వర్షాలు, కరువు వొచ్చినప్పుడు పంట దెబ్బతినటం, కష్టపడి పంట పండించిన కౌలు రైతుకు ఆఖరుకు మిగిలేది కన్నీరు, అప్పుల కుప్పే..! మూడవది మార్కెటింగ్ సమస్యలు.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ అడుగుతోంది. దీనివల్ల కౌలు రైతు తన పంటను దలారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వొస్తోంది.2011 చట్టం ప్రకారం కౌలు రైతులకు కార్డులు ఇవ్వడం వల్ల భూయజమాని హక్కులకు ఎటువంటి భంగం కలగదు. ఇది కేవలం సాగు హక్కును గుర్తించడం మాత్రమేనని చట్టం స్పష్టం చేస్తోంది. గత ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా పక్కన పెట్టింది, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో నడవడం తెలంగాణ వ్యవసాయ రంగానికి గొడ్డలిపెట్టు. కౌలు రైతుల సంక్షేమం కేవలం మానవీయ కోణం మాత్రమే కాదు, అది రాష్ట్ర ఆహార భద్రతతో ముడిపడి ఉన్న అంశం. రైతు భరోసా స్కీమ్ లో భాగంగా 2011 చట్టం ప్రకారం ఎల్ఈసీ కార్డులు పంపిణీ చేయాలి. కౌలు గుర్తింపు కార్డు వల్ల భూమిపై హక్కులు మారవని భూయజమానులకు అవగాహన కల్పించాలి. అవసరమైతే చట్టానికి చిన్నపాటి సవరణలు చేసి వారి భయాందోళనలను తొలగించాలి. కార్డు పొందిన ప్రతి కౌలు రైతుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందేలా చూడాలి. సాగు చేసే వారికే పెట్టుబడి సాయం అందాలనే సూత్రాన్ని అమలు చేయాలి. కౌలు రైతులకు ప్రత్యేకంగా రూ.15 వేల సాయాన్ని వెంటనే విడుదల చేయాలి. "అన్నదాత" అని పిలుచుకునే నోటితోనే, వారిని గుర్తింపు లేని కూలీలుగా చూడటం నాగరిక సమాజానికి తగదు. ప్రభుత్వం తన ఆరు గ్యారంటీలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, కౌలు రైతులను గుర్తుంచి వారికీ గుర్తింపు కార్డు లు అందజేయాలి 2011 చట్టాన్ని అమలు చేసి, కౌలు రైతును సాగుదారుడిగా గుర్తించడమే ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యం కావున వెంటనే ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను..

# పది సంవత్సరాల పరిష్కారంకానీ మంచినీటి సమస్య పరిష్కరిస్తున్న సర్పంచ్ పాలకవర్గం

### అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు

### 3,4,6 వార్డ్ నాలో కందకం మోరి పనులు పరిశీలిస్తున్న

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి





**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కేసారం కాలనీలో పది సంవత్సరాల నుండి పరిష్కారాం కానీ మంచినీటి సమస్యను సర్పంచ్ పట్టించుకోని కొత్త పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్లైన్, 3,4,6 వార్డ్ లలో కందకం మోరి పనులు పరిశీలిస్తున్నసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గం సభ్యులు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సుర పెల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, సింగం బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, ఎండీ అర్షద్, రిపోర్టర్ సింగం కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో అలసత్వం చేయకూడదు- రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**నల్గొండ ప్రభాత సూర్య:** యాసంగి ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే సహించబోమని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఏ కోదండ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ లోని పలు దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం వరి సేకరించడంలో ఎప్పటికప్పుడు అధికారులతో వ్యవసాయ శాఖ రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పర్యవేక్షణలో, నిరంతరం సమాచారం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వరి కొనుగోలులో మిల్లర్లతో ఇప్పటికే ప్రభుత్వం చర్చించి ధాన్యాన్ని త్వరత గతినా సేకరించె విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ, తాలు అడ్డంకి చెప్పి రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోమని హెచ్చరించారు.రైతులను ఎండాకాలంలో ఇబ్బంది పెట్టబోమని అన్నారు. ఎప్పటికప్పుడు లారీలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని,రైతులను కాపాడుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎండి సిఎంఎస్ మేనేజర్ నాగిళ్ల మురళి వారికీ స్వాగతం పలికారు. వారి వెంట జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, అగ్రికల్చర్ ఏఈఓ శ్రీలేఖ, డీసీవో,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ , ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చినాలా జానయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నెపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తాలు లేకుండా చూసుకోవాలి - ఇన్చార్జి రామలింగం



**నల్గొండ ప్రభాత సూర్య:** యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా అన్నెపర్తి పిఎసిఎస్ సి సెంటర్ లో గత 20 రోజులు గడుస్తున్నా, దాన్యం కొనుగోలు చేయడంలో, మిల్లర్లు ఇబ్బంది పెడుతున్నారని, తాలు ఉందటు, ఇతరాత్ర కారణాలు చూపిస్తూ రైతులను ఇబ్బంధులకు గురి చేస్తున్నారని ప్రభుత్వం చొరవ తీసుకోని రైతులకు న్యాయం చేయాలనీ రైతులు మాధవి రెడ్డి,నర్సిరెడ్డి, వెంకన్న, కృష్ణయ్య,కుంభ వెంకట్ రెడ్డి,తదితరులు కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రామలింగం మాట్లాడారు. ధాన్యం సేకరణలో తాలు,తేమ, తరుగు, లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులు తెచ్చిన దాన్యం సేకరించడంలో ఆలస్యం జరుగుతుందని, మిల్లర్ల నుండి స్పష్టత లేకే ఆలస్యం అవుతుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

# అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ నారాయణి నాట్యాలయ గురువు శ్రీ సంతోష్ కుమార్ తమాంగ్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, సుబ్రమణ్య కౌతం, జతిస్వరం, శబ్దం, పద వర్ణం, శివ స్తుతి, దేవర్ణమా, కమలలోచన, తిల్లాన , మంగళం అంశాలను కళాకారులు అక్షర, అమేయ, అనఘా, హర్షిత, మౌనిక, నిధి, పార్వతి , శ్లోక, భావన, స్తుతి, యామిని, ఉర్విజ, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు డాక్టర్ అరుణ భిక్షు , శ్రీమతి భారతి మరియు శ్రీ మల్లిక్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.





## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత--జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ కుటుంబానికి తెలంగాణ పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయం అందజేయబడింది. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ ఆదేశాల మేరకు, విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ విధవ నిధి ఒక లక్ష రూపాయలు మంజూరు చేయబడింది. ఈ నిధి నుండి మంజూరైన చెక్కును, మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ సతీమణి శ్రీమతి షాహినా బేగం కి, నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి సిబ్బంది సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ షబ్బీర్,పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలోని 48 వార్డులలో జన గణనను పారదర్శకంగా పూర్తి చేయాలి



**మిర్యాలగూడ ఏప్రిల్ 18:-( ప్రభాత సూర్య) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ జనగనణ చేయాలని మునిసిపల్ కమీషనర్, జనాభా గణన అధికారి జి.శ్రీనివాస్ కోరారు. శనివారం గాంధీపార్క్ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో మునిసిపల్ స్థాయి జనగణన సూపర్ వైజర్లు, ఎనుమరేటర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల జాబితా ప్రకారం ఒక్క ఇంటిని వదలకుండా సమర్థవంతంగా గణన చేయాలన్నారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలోని 48 వార్డులను 244 బ్లాకులుగా , 97 మురికి వాడల్లో గణన చేయాలని ఇందు కోసం 33 మంది సూపర్ వైజర్లను, 196 మంది ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ నెల 20, 21న శిక్షణ ఉంటున్ దన్నారు. మే 11నుండి గణన ఉంటుందన్నారు. కార్యక్రమంలో సహాయ గణనాధికారి జి. జ్ఞానేశ్వరి, టీపిఎస్ కె. అంజయ్య, టీపీబిఓలు చరణ్, సుష్మ ట్రైనర్లు సైదిరెడ్డి, క్రాంతిలున్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.. గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి...



**ఆలేరు ఏప్రిల్ 18 ప్రభాత సూర్య..** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ రాష్ట్ర యువతకు ప్రధానంగా నిరుద్యోగ యువతకు రంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో యూత్ డిక్లరేషన్ పేరుతో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేసిన పరిస్థితి లేదని వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఉపాధి లేని యువతను మోసం చేసిందని రాజీవ్ యువ వికాస్ పథకంలో ఉపాధి లేని ఉద్యోగం లేని నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పిస్తామని యూత్ డిక్లరేషన్ లో ఉన్న ఐదు అంశాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నిరుద్యోగ యువతకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని అమలు చేసిన పాపాన పోలేదని వారు అన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఉపాధి లేక గ్రామాలలో అమాలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహం లేకుండా నిరుద్యోగులుగా ఉండవలసిన దుస్థితి ఏర్పడిందని వారు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయడం లేదని వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ్, మొరిగాడి పృధ్వి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రని ప్రారంభించిన చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ నారాయణపూర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చండూర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస నాయక్, దోనూరి జైపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, వార్డ్ సభ్యులు సూర పెళ్లి వెంకటేష్, మందుగుల బాలకృష్ణ, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవేర్నెస్ కల్పిస్తున్న ఎస్ఐ సంజీవరెడ్డి



గట్టుపల్ ప్రభాత సూర్య ఏప్రిల్. 18:గట్టుప్పల్ మండలం లోని 99రోజుల ప్రగతి ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా శనివారం మండల విద్యారైవ్-అలైవ్లో "జీరో ఎన్ఫోర్స్మెంట్ డే" కార్యక్రమంలో భాగంగా 6వ రోజు ఎస్ఐ సంజీవరెడ్డి మరియు పోలీసులతో కలిసి విస్తృతంగా అవగాహన కార్యక్రమం జరిగింది.రోడ్డు భద్రతపై ప్రజలకు సూచనలు చేస్తూ, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు కౌన్సిలింగ్, విధానసౌకర్యం, వాహనాల కోసం ప్రత్యేకంగా హెల్మెట్సూట్ వినియోగం తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితిలోనూ వాహనాలు ఇవ్వరాదని వివరించారు.ఇదే ఎండాకాలంలో గ్రామాల్లోని ప్రజలు ఆరుబయట నిద్రావస్థ వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉందని సమాచారం.కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకుని,అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులు వెంటనే సమాచారాన్ని అందజేస్తారు.అలాగే మొబైల్ యాప్ల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





# ఆర్.పి.ఆర్ బాలికల రెసిడెన్షియల్ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..

ఆలేరు ఏప్రిల్ 18 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఆర్.పి.ఆర్ (బాలికల రెసిడెన్షియల్ )హాస్టల్ ను శనివారం మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ మరియు మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ గదులు , మరుగుదొడ్లు మరియు కిచెన్ పరిసరాల్లో పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలను పరిశీలించారు. హాస్టల్లో సౌకర్యాలను వసతులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని తనిఖీ చేశారు. విద్యా బోధన గురించి కూడా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించవలసిందిగా వారు తెలియజేశారు. హాస్టల్ పరిసరాలో పిచ్చి మొక్కలు, చెత్త చెదనం లేకుండా శు భ్రం చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పాకాల మౌనిక హరీష్, పస్తం ఆంజనేయులు, జెట్ట నిరజ సిద్ధులు, ప్రిన్సిపాల్ వెంకటమ్మ , అధ్యయక బృందం మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన శిక్షణ....



**ఆలేరు ఏప్రిల్ 18 ప్రభాత సూర్య..:** దేశ ప్రజల ప్రయోజనం కోసం, వివిధ సంక్షేమ పథకాల ప్రణాళిక రూపకల్పన కోసం ఈ జనాభా గణన తోడ్పడుతుందని, జనాభా గణన ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగానే జాతీయ నిర్మాణం జరుగుతుందని తాహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. జనాభా గణనకు సంబంధించి ఎన్యుమరేటర్ల మరియు సూపర్వైజర్ల మొదటి శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నుండి ప్రారంభమైన జనాభా గణన శిక్షణను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ జనాభా గణన ద్వారా సేకరించిన సమాచారం రాబోయే కాలంలో అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఇది స్వాతంత్రం అనంతరం ఎనిమిదవ జనాభా గణన అని ఆయన పేర్కొన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని, ఈ దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన జరుగుతుందని అన్నారు. దీని ద్వారా కుటుంబాలకు లభిస్తున్న వసతులు, గృహ నిర్మాణాలు, ప్రజల సంక్షేమం తదితర విషయాలు వెల్లడవుతాయని, ఈ గణన లో వివిధ అంశాలపై సేకరించిన డేటా అంటే గృహ నిర్మాణం, సామాజిక, ఆర్థిక, వలసలు మరియు సంతాన ఉత్పత్తి లక్షణాలకు సంబంధించిన ఈ డేటా జాతీయ ప్రణాళిక మరియు అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు శిక్షణను సరిగ్గా వినియోగించుకొని మే 11 నుంచి జరిగే ఇండ్ల జాబితా సర్వేలో సరైన విధంగా డేటా సేకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి , ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్, తిరుపతిరెడ్డి, ఏఎస్ ఓ మహేష్ మరియు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## రెండో వార్డు ను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్....

**ఆలేరు ఏప్రిల్ 18 ప్రభాత సూర్య :** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డ్ సోమరాజు గూడెం, బుడగ జంగాల కాలనీ ఏరియాలను సందర్శించి శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించి వార్డుల్లోని వివిధ సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారం కోసం నివేదిక తయారు చేయవలసినదిగా అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరాశి మరియమ్మ, పస్తశీ అంజనేయులు, జూకంటి సంపత్ వార్డు సభ్యుల,వివిధ పార్టీల ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

## ఆవుపై దాడి చేసి చంపిన పెద్దపులి

### పోలవరం ప్రాంతంలో తొలగని భయాందోళన

ఏలూరు,ఏప్రిల్18(ఆర్ఎన్ఎ): పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ సమీపంలోని పాత చేగొండపల్లి గ్రామం వద్ద ఒక ఆవుపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా భయాందోళనకు దారితీసింది. ఆవు మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిశీలించగా, అక్కడ పులి పాదముద్రలను గుర్తించారు. ఈ నేపథ్యంలో పులి కదలికలను పర్యవేక్షించేందుకు అటవీశాఖ సిబ్బంది ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఏ దిశగా సంచరిస్తోందో తెలుసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా



మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శు



భవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# స్కూల్ పరిసరాల్లో సిగరెట్, గుట్కా నిషేధం

## పాన్ షాపుల్లో పోలీసుల తనిఖీలు.. హెచ్చరిక



హైదరాబాద్: ఆపరేషన్ సేఫ్ స్కూల్ పేరుతో విద్యాసంస్థల దగ్గర ఉండే పాన్ షాపుల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్,స్పెషల్ టీం, ఎచ్ న్యూ మొత్తం 5000 మంది సిబ్బంది ఈ రైడ్స్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న 500కుపైగా పాన్ షాపుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్లలోపు పొగాకు ఉత్పత్తులు విక్రయించ కూడదని సీపీ సజ్జనార్ ఆదేశించారు. అలా విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు పాన్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని.. తీరు మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. స్కూలు పరిసరాలు పొగాకు రహితంగా ఉండాలని సూచించారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారని తమకు పలు ఫిర్యాదులు అందుతున్నాయని ప్రస్తావించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెంది తమకు ఫిర్యాదులు చేశారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. తమ పోలీస్ సిబ్బంది కూడా డికాయ్ ఆపరేషన్ నిర్వహించారని.. పొగాకు ఉత్పత్తులు స్కూల్ విద్యార్థులకు అమ్ముతున్నట్లు తమ విచారణలో తేలిందని చెప్పుకొచ్చారు. స్కూళ్ల వద్ద కొన్ని రోజుల నుంచి నిఘా పెట్టామని.. ఈరోజు ఐదు వేలమంది పోలీసులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. పొగాకు ఉత్పత్తులను విద్యార్థులు తీసుకోవడం మొదలుపెడితే.. డ్రగ్స్ వైపు మళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బ్యాన్ అయిన పాన్ మసాలాలు, గుట్కాలు వంటివి ఎవరైనా అమ్ముతున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. కొన్ని పాన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న వస్తువులను సీజ్ చేశారు పోలీసులు. లోకల్ వస్తువులకు బ్రాండెడ్ ముద్ర వేసి అమ్ముతున్న కొన్నింటిని.. అదే విధంగా ఈ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్ హిల్స్ లోని ఓ పాన్ షాపులో ఈ సిగరెట్లు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

## దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తాం

### బిజెపి ఎంపి లక్ష్మణ్ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఏప్రిల్18: రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి, మహిళల హక్కులను విపక్షాలు కాల రాశాయని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. ' మోదీకి ఆదరణ పెరుగుతుంది, భాజపా బలపడుతుందనే బిల్లును అడ్డుకున్నారు. మహిళలను చట్టసభలకు రాకుండా అడ్డుకున్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని చెప్పినా సాంకేతిక కారణాలతో మహిళా బిల్లును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేసి కాంగ్రెస్, విపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం. డీలిమిటేషన్, 131వ రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని లక్ష్మణ్ అన్నారు.


## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏ శాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రతిపక్షం ట్రాప్‌లో పడకుండా ఓపికగా సమాధానాలు ఇచ్చానని అన్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై లిస్ట్ తయారు అవుతోందని, సరైన సమయంలో అన్ని విషయాలు బయటకు వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## పూజ చేస్తుండగా విషాదం

### చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మీ మృతి

హైదరాబాద్:హైదరాబాద్ బేగంపేటలో విషాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున పూజ చేస్తూ దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి (62) మరణించారు.వివరాల్లోకి వెళ్లే.. బేగంపేటలోని శ్యామ్‌లాల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. రోజువారీ పూజల్లో భాగంగా తెల్లవారుజామున దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమె భయంతో ఇంట్లో అటు ఇటు పరిగెత్తగా మంటలు మరింత వ్యాపించాయి. సోఫా, కర్టెన్లు, ఇతర ఫర్నీచర్‌కు సైతం మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. అలాగే ఇంట్లో పొగ నిండిపోవడంతో ఊపిరాడక కుప్పకూలింది. ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.




# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్

అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది.ఈ చిత్రంలో దీపిక పదుకొణెలి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.





# ఎన్టీఆర్, నీల్ మూవీ షూటింగ్ రద్దు ర్యూమర్స్

## వదంతులను తోసిపుచ్చిన చిత్ర బృదం

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. ఈ సినిమా షూటింగ్ రద్దు అయిందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ లుక్ విషయంలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో షూటింగ్ వాయిదా వేశారని టాక్ వినిపించింది. తాజాగా ఈ వార్తలపై నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. 'సినిమాలో హీరో లుక్, దీని షెడ్యూల్ రద్దు అంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదు. ఈ సినిమా షూటింగ్ ప్లాన్ ప్రకారమే ముందుకుసాగుతోంది. ప్రస్తుతం ప్రిపరేషన్ గ్యాప్ తీసుకున్నారంతే. దయచేసి ఎవరూ ఈ ప్రాజెక్ట్‌పై రూమర్స్ సృష్టించొద్దు. అనధికారిక సమాచారాన్ని షేర్ చేయొద్దు. ఏమైనా మార్పులు ఉంటే మేమే తెలియజేస్తాం' అని పేర్కొన్నారు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తోన్న చిత్రమిది. 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఎన్టీఆర్ సరసన ఇందులో రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

# ఎన్నికల ముందు విజయ్‌కి షాక్.. లీకైన చివరి మూవీ

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న స్టార్ హీరో, దళపతి విజయ్‌కి లీకువీరులు పెద్ద షాకిచ్చారు. రిలీజ్‌కు రెడీగా ఉన్న 'జన నాయగణ్' సినిమా మొత్తాన్ని సోషల్ మీడియాలో లీక్ చేశారు. తొలుత 5 నిమిషాల సీన్స్ అని అంతా అనుకున్నారు. అయితే.. టోటల్‌గా మూవీ మొత్తం పార్టు పార్టులుగా సోషల్ మీడియాలో కనిపించేసరికి అభిమానులు ఆశ్చర్యపోయారు. ప్రస్తుతం ట్విటర్, ఇన్ స్టా, ఫేస్‌బుక్ ఈ చిత్రం గురించే పెద్ద చర్చ నడుస్తోంది. రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించిన విజయ్, 'జన నాయగణ్' తన చివరి సినిమా అని ప్రకటించారు. లెక్క ప్రకారం ఈ ఏడాది సంక్రాంతికే థియేటర్లలోకి వచ్చేలా ప్లాన్ చేశారు. కానీ సెన్సార్ సమస్యల కారణంగా, కోర్టు కేసుల్లో ఇరుక్కుని ఇప్పటికీ అలానే ఉండిపోయింది. ఎట్టకేలకు తమిళనాడు ఎన్నికలు జరిగిన తర్వాత రిలీజ్ చేస్తారని నిర్మాతలు అనుకుంటున్నట్లు కొన్ని వార్తలొచ్చాయి. ఇంతలోనే నష్టం జరిగిపోయింది. దాదాపు మూడు గంటల నిడివి ఉన్న మూవీ మొత్తం పైరసీకి గురైనట్లు ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. 'జన నాయగణ్' సినిమా.. తెలుగులో వచ్చిన 'భగవంత్ కేసరి'కి రీమేక్‌గా తెరకెక్కించారు. విజయ్ సరసన పూజా హెగ్డే హీరోయిన్ కాగా.. తెలుగులో శ్రీలీల చేసిన పాత్రని తమిళంలో మమిత బైజు చేసింది. అయితే సినిమాని లీక్ చేసింది ఎవరా అని ప్రస్తుతం డిస్కషన్ నడుస్తోంది. మూవీ టీమ్ నుంచి ఎవరైనా లీక్ చేశారా? లేదంటే ప్రత్యర్థి పార్టీలు విజయ్‌పై ఇలా కుట్ర చేస్తోందా? అని అనుకుంటున్నారు.






# దురంధర్-2 విజయంపై స్పందించని దీపిక

## విమర్శకులకు ఘాటు సమాధానం ఇచ్చి నటి

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. అయితే, ఈ సినిమా విజయంపై రణ్‌వీర్ భార్య, నటి దీపికా పదుకొణె ఇప్పటివరకూ స్పందించకపోవడంపై విమర్శలు ఎదురయ్యాయి. తాజాగా ఈ ట్రోల్స్‌పై ఆమె తనశైలిలో సమాధానమిచ్చారు. ఒక ఇన్‌స్టా పేజ్‌లో 'దీపికా తన భర్త సినిమాను ఎందుకు చూడడం లేదు. దాని గురించి ఎందుకు మాట్లాడట్లేదు' అని పెట్టిన పోస్ట్‌పై ఆమె స్పందిస్తూ.. 'మీ అందరికంటే ముందే నేను ఆ సినిమాను చూశాను. ఈ విషయం మీకు తెలీదు. ఇప్పుడు చెప్పండి ఎవరు ఎవరిని విమర్శించాలి' అంటూ వ్యంగ్యంగా కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టనంత మాత్రాన తన భర్తకు మద్దతు ఇవ్వడం లేదని అనుకోవడం సరికాదని ఆమె ఈ రిప్లైతో స్పష్టంచేశారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో రూ.1000 కోట్ల మార్క్‌ను దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. రణ్‌వీర్‌తో పాటు ఆర్.మాధవన్, అక్షయ్‌ఖన్నా వంటి స్టార్స్ నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది.




# సెకండ్ ఇన్నింగ్స్ పై రాజశేఖర్ ఏమన్నారంటే...!

సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. కథాబలం ఉంటే హీరో పాత్రలే కాదు, సహాయ నటుడిగా కనిపించడానికీ తాను సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఇటీవల విడుదలైన 'బైకర్' చిత్రంలో తన పాత్రకు ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణ పట్ల రాజశేఖర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై కథకు ప్రాధాన్యమున్న పాత్రలు వస్తే చేయడానికి వెనుకాడనని తెలిపారు. నటుడు ఎప్పుడూ నటుడే. మంచి పాత్ర దొరికితే తనను తాను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉంటాడు అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 60 ఏళ్లు దాటినా ఇప్పటికీ యంగ్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపించడం వెనుక ఉన్న రహస్యాన్ని కూడా రాజశేఖర్ పంచుకున్నారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలే తన ఫిట్‌నెస్‌కు కారణమని చెప్పారు. ముఖ్యంగా పుచ్చకాయ, ఆపిల్, ఆరెంజ్ పండ్ల రసాల మిశ్రమాన్ని ప్రతిరోజూ తీసుకుంటానని, దీనితో పాటు క్రమం తప్పని వ్యాయామం తనలో శక్తిని నింపుతుందని వివరించారు. ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో తన భార్య జీవిత పాత్ర ఎంతో కీలకమని రాజశేఖర్ తెలిపారు. కెరీర్‌లోని ఒడిదొడుకులను అధిగమించడంలో ఒకరికొకరు అర్థం చేసుకుని అండగా నిలవడమే తమ బంధంలోని బలమని ఆయన పేర్కొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.